**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05.10.2018.**

# దసరా ఉత్సవాల సందర్భంగా వివిద రాజకీయ నాయకులతో సమావేశం

విజయవాడ నగరంలో ది.10.10.2018 నుండి ది.19.10.2018 వరకు ప్రతిష్టాత్మకంగా (10 రోజుల పాటు) జరిగే దసరా ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని దేశం నలుమూలల నుండి వచ్చే భక్తులకు అదే విధంగా విజయవాడ నగర ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో ఉన్న వివిద రాజకీయ నాయకులతో పోలీస్కమీషనర్ కార్యలయంలో సమావేశం ఏర్పాటు చేసి, దసరా ఉత్సవాలకు సంబంధించిన పలు అంశాలు చర్చించడం జరిగింది.

ది.05.10.2018న పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో పోలీసు శాఖ తరపున చేస్తున్న దసరా ఏర్పాట్లు వివరించి దసరా ఉత్సవాలు మరింత మెరుగ్గా చేయడానికి రాజకీయ నాయకుల సలహాలు తీసుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం విజయవాడ నగరంలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఇటువంటి ఉత్సవాలను ప్రతి ఒక్కరు తమదిగా భావించి సహృదయంతో మెలిగి నగరానికి మంచి పేరు వచ్చేలాగా కృషి చెయ్యాలని కోరడం జరిగింది.

దసరా ఉత్సవాలకు పెద్ద ఎత్తున రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా దేశం మొత్తం నుండి భక్తులు తరలి వస్తారని, ఎంత పెద్ద ఎత్తున జనం వచ్చినా వాటిని సమర్ధవంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని ప్రజల భాగస్వామ్యంతో దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడ విచ్చేసే ప్రతి ఒక్కరూ సంతోషంగా తమ కార్యక్రమాలు ముగించుకుని తిరిగి వారి వారి గమ్య స్థానాలకు క్షేమంగా వెళ్ళడానికి సహకరించాలని కోరడం జరిగింది.

అలాగే భక్తులకు మరియు ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు దసరా ఉత్సవాల ముగిసే వారకు (10 రోజులు) వివిద రాజకీయ నాయకులు అందరూ సమావేశాలు, నిరసనలు, ఆందోళనలు, ధర్నాలు, ఊరేగింపులు తదితర కార్యక్రమాలను వాయిదా వేసుకోవాలని కోరడం జరిగింది. ఈ విధంగా ఆహ్వానించి తెలియ జేసినందుకు రాజకీయ నాయకులు సంతోషం వ్యక్తం చేసి అంగీకరించడం జరిగింది.

కార్యక్రమంలో విజయవాడ లా & ఆర్డర్ 1 డిసిపి డా॥ శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, లా & ఆర్డర్ 2 ఇంచార్జ్ ఏడిసిపి శ్రీ నవాబ్ జాని, స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి శ్రీ యల్.టి చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ రమేష్ బాబు గారు మరియు వివిద రాజకీయ పార్టీ నాయకులు వై.ఎస్.ఆర్ పార్టి విష్ణువర్ధన రావు, కాగ్రెస్ పార్టి మీసాల రాజారావు, దోనేపూడి కాశీనాధ్ సి.పి.ఐ.ఎమ్ పార్టి, దోనేపూడి శంకర్ సి.పి.ఐ పార్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు దుర్గాభవాని, జనసేనా పార్టి పోతిన వెంకట మహేష్, బి.జె.పి పార్టి కొలపల్లి గణేష్, సి.హెచ్.ప్రసాద్ ఆమ్ ఆద్మి పార్టి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

-- xx --